# చెల్లని రూపాయి.. దామోదర్

- అభివృద్ధిని చూసి ఓటేయండి
- బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్.
- డాకూర్, కొడెకల్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం



అందోల్ : డాకూర్‌లో ఎన్నికల ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి చంటి క్రాంతికిరణ్



అందోల్ : కొడెకల్‌లో క్రాంతికిరణ్‌కు మద్దతుగా ప్రచారంలో పాల్గొన్న మహిళలు

అందోల్, నవంబర్ 6: కాంగ్రెస్ అభ్యర్థి దామోదర రాజనర్సింహ అందోల్‌లో చెల్లని రూపాయి అని అందోల్ బీఆర్ఎస్‌అభ్యర్థి, ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్ అన్నారు. అందోల్ ప్రజలను దోచుకుని దాచుకోవడమే ఆయన నైజం అని అధికారంలో ఉన్నప్పుడు ప్రజలకు కంటికే కనిపించలేరని కానీ ఇప్పుడూ అధికారంకోసం అబద్ధాలు ఆడుతూ ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా సోమవారం మండలంలోని డాకూర్, కొడెకల్ గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అందోల్ నుంచి ఎమ్మెల్యేగా గెలిచి రాష్ట్ర స్థాయిలో ఉన్నత పదవులు చేపట్టిన ప్రజలకు మాత్రం ఎలాంటి న్యాయం చేయలేదని ఆరోపించారు. కాంగ్రెస్–బీజేపీలకు ఓటువేస్తే అభివృద్ధి కుంటు పడుతుందన్నారు. రెండు గ్రామాల్లో మహిళలు పెద్ద ఎత్తున్న హాజరై క్రాంతికిరణ్‌కు బొట్టు పెట్టి మంగళహారతులిస్తూ ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ డీసీసీబీ వైస్ చైర్మన్ జైపాల్‌రెడ్డి, పార్టీ అధ్యక్షుడు లక్ష్మీకాంత్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, ఎంపీపీ బాలయ్య, వైస్ ఎంపీపీ మహేశ్వర్ రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ప్రవీణ్‌రెడ్డి, ఎంపీటీసీల ఫోరం అధ్యక్షుడు కృష్ణాగౌడ్, సర్పంచ్‌లు లింగాగౌడ్, అనిల్‌రెడ్డి, సత్యనారాయణ, నరేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్.. రైతు వ్యతిరేకి

**మెదక్ నియోజకవర్గ అభ్యర్థి , ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి**



ఝాన్సీలింగాపూర్‌లో మాట్లాడుతున్న పద్మాదేవేందర్‌రెడ్డి

రామాయంపేట రూరల్, నవంబర్ 6 : కాంగ్రెస్ రైతు వ్యతిరేక పార్టీ అని తెలంగాణలో రైతులు మంచిగా బతుకుతుంటే చూసి ఓర్వలేకపోతున్నదని బీఆర్ఎస్ మెదక్ అసెంబ్లీ అభ్యర్థి పద్మాదేవేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి రామాయంపేట మండలం ఝాన్సీలింగాపూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలు, బతుకమ్మలతో ఘన స్వాగతం పలికారు. తెలంగాణ రైతులు ఉమ్మడి రాష్ట్రంలో ఎన్నో కష్టాలు పడ్డారని, తెలంగాణ వచ్చిన తర్వాత మంచి రోజులు వచ్చాయన్నారు. ఆడబిడ్డగా వచ్చిన నన్ను ఆదరించి గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు. ఆమె వెంట గ్రామ సర్పంచ్ పంబాల జ్యోతి,ఎంపీటీసీ మద్దూరి జ్యోతి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మహేందర్‌రెడ్డి, రైతు బంధు సమితి మండలాధ్యక్షుడు బానప్పగారి నర్సారెడ్డి, మాజీ సర్పంచ్ మానెగల్ల రామకిష్టయ్య, చాకలి పోచయ్య, కర్రె రమేశ్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పాటించాలి

**మెదక్ జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్ కుమార్**




నర్సాపూర్‌లో ఏర్పాటు చేసిన ఆర్‌వో కార్యాలయాన్ని పరిశీలిస్తున్న జిల్లా వ్యయా పరిశీలకుడు సంజయ్‌కుమార్

నర్సాపూర్, నవంబర్ 6 : ఎన్నికల తనిఖీల్లో భాగంగా నగదు జప్తు చేసే సమయంలో ఎన్నికల కమిషన్ నిర్ధారించిన మార్గదర్శకాలను తప్పకుండా పాటించాలని జిల్లా వ్యయ పరిశీలకుడు సంజయ్‌కుమార్ అధికారులకు సూచించారు. సాధారణ ఎన్నికలు 2023 ఎన్నికల కోడ్ నేపథ్యంలో నర్సాపూర్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని సోమవారం జిల్లా వ్యయా పరిశీలకుడు సంజయ్‌కుమార్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అభ్యర్థి వ్యయ వివరాలను నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల ఖర్చుల వివరాలు నామినేషన్ వేసినప్పటి నుంచి అభ్యర్థి ఖర్చులను లెక్కలోకి తీసుకోవాలని వెల్లడించారు. ప్రతి అభ్యర్థి బ్యాంక్ కొత్త అకౌంట్ ఖాతా తెరవాలని తెలిపారు. ఏఈవోలు అకౌంటింగ్ టీమ్‌లకు తగు సూచనలు, సలహాలు అందిస్తారని, అభ్యర్థుల ఖర్చులపై నిఘా పెంచాలని రిటర్నింగ్ అధికారి కార్యాలయంలో ఉన్న వసతులు, సదుపాయాలను ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం పంపిణీ జరుగకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రూ.10 లక్షల కంటే అధికంగా నగదు జప్తు చేసిన సమయంలో ఐటీ అధికారులకు సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌వో శ్రీనివాసులు, అకౌంటింగ్ టీం, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

# కేసీఆర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- అన్ని స్థానాల్లో బీఆర్ఎస్‌దే ఘనవిజయం
- రాష్ట్ర కేసీఆర్ సేవాదళ్ వ్యవస్థాపకుడు, ఆర్‌టీఐ కమిషనర్ అమీర్



మనోహరాబాద్‌లో నిర్వహించిన ప్రచారంలో రాష్ట్ర కేసీఆర్ సేవాదళ్ వ్యవస్థాపకుడు ఎండీ అమీర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డి, నేతలు

మనోహరాబాద్, నవంబర్ 6 : దేశంలో ఎక్కడా లేని విధంగా అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి, విజయవంతంగా అమలు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని రాష్ట్ర కేసీఆర్ సేవాదళ్ వ్యవస్థాపకుడు, ఆర్‌టీఐ కమిషనర్ ఎండీ అమీర్ అన్నారు. మనోహరాబాద్‌లో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిట్కుల మహిపాల్‌రెడ్డితో కలిసి ప్రచారం, ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా నిరంతరం కృషిచేస్తున్న ఏకైక సీఎం కేసీఆర్ అని అన్నారు. తెలంగాణ ఏర్పడిన అనతి కాలంలోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో దూసుకెళ్లిందన్నారు. కారు గుర్తుకు ఓటు వేసి అత్యధిక మెజార్టీతో కేసీఆర్‌ను గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ మండలాధ్యక్షుడు జావీద్ పాషా, యూత్ అధ్యక్షుడు రాహుల్‌రెడ్డి, మాజీ సర్పంచ్ అయిలయ్య, మాజీ ఉప సర్పంచ్ వెంకట్‌రెడ్డి, ఉప సర్పంచ్‌లు రాంరెడ్డి, నవీన్, ఆత్మకమిటీ డైరెక్టర్ రేణుకా మహేందర్, నాయకులు వెంకటేశ్ గౌడ్, రమేశ్ గౌడ్, కృష్ణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి

అల్లాదుర్గం, నవంబర్ 6 : బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని దక్షిణ మధ్య రైల్వే బోర్డు మెంబర్ కాశీనాథ్ అన్నారు. సోమవారం మండంలోని గడిపెద్దాపూర్‌లో బీఆర్ఎస్ అభ్యర్థి క్రాంతికిరణ్‌కు మద్దతుగా ఇంటింటికి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రగతిని చూసి తిరిగి బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని ఆదరించాలన్నారు.ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థిని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు నర్సింహులు,పీఏసీఎస్ చైర్మన్ దుర్గారెడ్డి,ఎంపీటీసీ దశరథ్,నాయకులు అలీహుస్సేన్,దుర్గారెడ్డి,చెన్న కృష్ణ, ప్రసాద్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.



గడిపెద్దాపూర్‌లో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

# ఉపాధిహామీ పనులపై సమీక్ష



సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్డీవో పీడీ శ్రీనివాస్

పెద్దశంకరంపేట, నవంబర్ 6 : పెద్దశంకరంపేట మండలంలోని ఆయా గ్రామాల్లో నిర్వహించే ఉపాధి పనులపై సోమవారం స్థానిక మండలపరిషత్ కార్యాలయంలో డీఆర్డీవో పీడీ శ్రీనివాస్ సమీక్ష నిర్వహించారు. గ్రామాల్లో నిర్వహించే ఉపాధిహామీ పనులు, నర్సరీ, హరితహారం, తదితర అంశాలపై మాట్లాడారు. ఉపాధిహామీ పనులను కూలీలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఉపాధిహామీ పథకంలో ఎలాంటి అవకతవకలు జరగకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఈపీడీ సరోజా, బాలయ్య, ఎంపీడీవో రఫీకున్నీసా పాల్గొన్నారు.